


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 14 జనవరి 2022 సంపుటి: 03 సంచిక: 136 పేజీలు: 4 వెల: రూ 3-00


# జగన్ ఇచ్చిన ఆ భరోసాతో నాకు ధైర్యం వచ్చింది



అమరావతి,జనవరి13): సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభానికి పరిష్కారం దక్కే సూచనలు ఉన్నాయని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సమస్యలపై ఎపి సిఎం జగన్‌తో భేటీ తరవాత మీడియాతో మాట్లాడుతూ..సమస్యకు పరిష్కారం దక్కగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. నేను ఒక పక్షానే ఉండను. అటు ఇటు అన్ని రకాలుగానూ అందరినీ సమదృష్టితో చూస్తాను. అందరికీ ఆమోదయోగ్యమైన విధివిధానాలను తీసుకుంటాను. కాబట్టి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు.' అని సీఎం జగన్ భరోసా ఇచ్చారు. ఆ భరోసాతో నాకు ఎనలేని ధైర్యం వచ్చిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఇండస్టీ సమస్యలపై చర్చించేందుకు సీఎం జగన్‌తో చిరంజీవి గురువారం భేటీ అయ్యారు. గంటకు పైగా ఈ సమావేశం జరిగింది. భేటీ అనంతరం గన్నవరం విమానాశ్రయం వద్ద చిరంజీవి మీడియాతో మాట్లాడారు. జగన్‌తో సమావేశం గురించి వివరించారు. జగన్ ఆహ్వానం మేరకే ఆయనతో భేటీ అయ్యానని, ఆ భేటీ సంతృప్తికరంగా జరిగిందని తెలిపారు. జగన్ తనకు సోదర సమానుడని, సీఎం దంపతుల ఆతిథ్యం ఎంతో బాగుందని ప్రశంసించారు. ఇండస్ట్రీకి సంబంధించిన అన్ని విభాగాల సమస్యలను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. సినిమా టికెట్ ధరలపై ప్రభుత్వం వేసిన కమిటీతోనూ చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని జగన్ చెప్పినట్లు చిరంజీవి తెలియజేశారు. జీవో 35 గురించి పునరాలోచిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చినట్లు చిరంజీవి చెప్పారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పరిశ్రమ వ్యక్తులు ఎవరూ

**సమస్యకు పరిష్కారం దక్కగలదన్న ఆశాభావం ఉందన్న చిరంజీవి**
**సినీ ఇండస్ట్రీ వారు ఇష్టం వచ్చినట్లుగా కమెంట్లు చేయవద్దు**
**జగన్‌తో లంచ్ చర్చల తరవాత మీడియాతో మెగాస్టార్**




మీడియాతో మాట్లాడొద్దని సూచించారు. తాను ఇండస్టీ పెద్దగా రాలేదని, ఇండస్టీ బిడ్డగా వచ్చానని చెప్పారు. ఇండస్ట్రీలోని అందరితో చర్చించి, మళ్లీ ఇంకోసారి సీఎం జగన్‌తో భేటీ అవుతానని చెప్పారు. ఏపీ ప్రభుత్వం నుంచి పది రోజుల్లో సినీ పరిశ్రమకు శు భవార్త వస్తుందని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు అమరావతి వెళ్లిన మెగాస్టార్ చిరంజీవి, సీఎం జగన్ ఇంట ఆతిథ్యం స్వీకరించారు. సినిమా రంగానికి సంబంధించిన పలు అంశాలపై గంటన్నర పాటు మెగాస్టార్ చిరంజీవి కి, సీఎం జగన్ కు మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగినాట్లు తెలుస్తోంది. జగన్ గారితో తో సమావేశం చాలా సంతృప్తిగా జరిగింది. సంక్రాంతి పండగ పూట ఆయన నన్ను ఆహ్వానించి విందు భోజనం పెట్టడం సంతోషంగా ఉంది. ఆయన నాతో మాట్లాడిన తీరు నాకు సంతృప్తిని ఇచ్చింది. ఇక గత కొన్ని నెలలుగా నడుస్తున్న విషయంపై ఎంతో మీమాంస ఏర్పడింది. జటిలమైన ఈ సమస్యను ఒక కొలిక్కి తీసుకురావడానికి జగన్ గారు నన్నుఆహ్వానించారు. ఒక నిర్ణయం తీసుకోవడానికి ముందు ఒక సైడ్ మాత్రమే కాదు రెండు సైడ్లు వినాలని, మీరు వస్తే ఒక విధివిదానాన్ని తయారుచేసి .. తుది నిర్ణయం తీసుకోవాలని ఆయన నన్ను కోరడం ఎంతో భాద్యతగా అనిపించింది. సామాన్య ప్రజలకు వినోదం అందుబాటులో ఉండాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నా. సీఎం ప్రయత్నానికి అభినందనలు. ఇక అంతేకాకుండా థియేటర్ల వాళ్ళు పడుతున్న సాదరాబాధకాలు అన్ని తెలువడం జరిగింది. ఆయన వెంటనే సానుకూలంగాస్పందించి ఉభయతర ఆమోదయోగ్యంగా నిర్ణయానికి వచ్చి .. కమిటీకి చెప్తాము.. కమిటీ తుది నిర్ణయానికి వస్తాము అని చెప్పారు.. ఈ మాటలతో జగన్ గారిపై నాకు భరోసా వచ్చింది. నేను నమ్మకంగా చెప్తున్నా ఆయన మాటలు ఒక ధైర్యాన్ని ఇచ్చాయి. ఏదో మంచి చేయాలన్న ఆలోచన ప్రభుత్వం వైపు నుంచి ఉంది. నేను ఒక పక్షాన ఉండను, అందరినీ సమదృష్టితో చూస్తానని, భయపడొద్దని భరోసా ఇచ్చారు. త్వరలోనే ఒక మంచి నిర్ణయంతో వస్తామని చెప్పారు. అందరికి ఆమోద యోగ్యం అయితే దాన్ని జీవో గా తీసుకొందామని చెప్పారు. అందరికి ఆవెూదయెూగ్యవైున నిర్ణయం తీసుకుంటానన్నారు.ఈ వారం పదిరోజుల్లో లేదా నెలలో కొత్త జీవో వస్తుంది.చిన్న సినిమాలపై కూడా ఆలోచించి ఐదో ఆటకు అనుమతి ఇస్తానన్నారు అని చెప్పుకొచ్చారు. అనవసరంగా వీూ కోపంతోటి, ఆందోళనతోటి ఎవరుపడితే వాళ్ల స్టేట్మెంట్లు ఇవ్వడం కానీ, మాటలు జారడం కానీ చేయవద్దు. పరిశ్రమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటారని అనే నమ్మకం నాకు ఉంది. నా మాటను మన్నించి మీరందరు సమన్వయం పాటించాలని కోరుతున్నాను.






# దేశంలో కరోనా ఉద్ధృతి..

**సీఎంలతో ప్రధాని సమావేశం ప్రారంభం**




ఢిల్లీ: దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా దాదాపు రెండున్నర లక్షల కొత్త కేసులు వెలుగుచూశాయి. ఈ ఉద్ధృతి వేళ..ప్రధాని నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. దేశంలో నెలకొన్న కరోనా పరిస్థితుల గురించి వారితో చర్చిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.అలాగే వైరస్ కట్టడికి రాష్ట్రాలు విధిస్తున్న ఆంక్షలు, టీకా కార్యక్రమం అమలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను సమీక్షించనున్నారు. కాగా, ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే హాజరుకాకపోవచ్చని సంబంధిత వర్గాలు ఇప్పటికే వెల్లడించాయి. ఆయన స్థానంలో ఆరోగ్య మంత్రి పాల్గొంటారని పేర్కొన్నాయి.ఇదిలా ఉండగా.. దేశంలో కరోనా కేసుల పెరుగుదల క్రియాశీల కేసులపై పడింది. ప్రస్తుతం 11 లక్షల మందికి పైగా వైరస్‌తో బాధపడుతున్నారు. పాజిటివిటీ రేటు 13 శాతానికి చేరింది. ఒమిక్రాన్ కేసులు 5,488కు పెరిగాయి.

# కోటి పుణ్యాలకు నెలవైన రోజు 'ముక్కోటి ఏకాదశి': సీఎం జగన్

తాడేపల్లి: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'ముక్కోటి దేవతలూ



శ్రీమహావిష్ణువును దర్శించుకునే పవిత్రమైన రోజు, ముక్కోటి ఏకాదశి. ఆ శ్రీమన్నారాయణుని దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు' అని సీఎం జగన్ ట్వీట్ చేశారు.ముక్కోటి దేవతలూ శ్రీమహావిష్ణువును దర్శించుకునే పవిత్రమైన రోజు, కోటి పుణ్యాలకు నెలవైన రోజు ముక్కోటి ఏకాదశి. ఆ శ్రీమన్నారాయణుని దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు

# ఏకాంతరాముడికి వైభవంగా వైకుంఠ ఏకాదశీ రథోత్సవం......

1928 లో శ్రీ రామభక్తులైన శ్రీ దోమాగోవిందప్పశెట్టి,శ్రీమతి కోటమ్మ గారలు పాతనగరం,పేట,బజార్ రామాలయం లో ప్రతిష్ఠించబడిన స్వయంభూ శ్రీ సీతారామచంద్రుల వారిని,సీతా,రాములు మాత్రమే ఉన్నందున ఏకాంతరాముడిగా పిలువ బడే భక్తుల కొంగుబంగారమై,కోరిన కోర్కెలను తీరుస్తూ భక్త సులభుడిగా పేరు గాంచిన స్వామి ఉత్సవవరులైన శ్రీరాముడు,సీతా,లక్ష్మణ,హనుమత్సమేతంగా ఈరోజు పవిత్ర వైకుంఠ ఏకాదశీ రోజున కార్యనిర్వహణాధికారి దినేష్ కుమార్ మార్గదర్శనం లో అర్చకులు




ప్రధానార్చకులు యం.రామ్మూర్తి ఆధ్వర్యంలో కర్నూలు పురవీధులగుండా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు గత 2 సం.లు గా కోవిడ్ నిబంధనలు కారణంగా స్వామి వారి ఊరేగింపు జరిగక పోవడం వల్ల ప్రతి ఇంటివద్ద ప్రజలు భక్తి ప్రపత్తులతో కాయ,కర్పూరాలను,ఫలాలను శక్తి కొలది సమర్పించి కృతార్థులయ్యారు,గత 94 సం.లుగా దోమాగోవిందప్ప శెట్టి గారి మనవడైన దోమా రమణ,వారి కుమారులు,చెన్నై నగరంలో ఉన్న వారి అన్నగారి తో కలిసి ఎంతో భక్తి శ్రద్దలతో తాత గారు ఆనవాయితీగా ఏర్పరచిన "95" వదైన ఈ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉత్సవం కర్త దోమారమణ మాట్లాడుతూ తన తాతగారు ప్రారంభించిన ఈ ఏకాంత రామస్వామి వారి ఉత్సవ సేవను,తానూ,తన తదనంతరం తనపిల్లలూ నిరంతరం కొనసాగిస్తామని,ఆ శ్రీ రామ చంద్రస్వామిదయవల్లే తమకుటుంబం ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సుఖం,సంతోషాలతో ఉన్నామన్నారు,ప్రారంభం లో ఈ ఉత్సవం నిర్వహణ కోసం తన చిరకాల మిత్రుడైన చిల్కూరు చిన్న వీరయ్య శెట్టి,ధర్మకర్త సత్యనారాయణ శ్రేష్టి, గారలు ఎంతో సహాయకారిగా ఉండే వారనీ,అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వారికుమారులు,ప్రభాకర్,నందూ గారలు వారి పిల్లలు కూడా తోడ్పాటునందిస్తున్నారన్నారు ఈ ఉత్సవం కర్నూలు పాతనగరం,బొంగులబజారు,షరాఫ్ బజారు,బట్టలు బజారు,మించిన బజారు మీదుగా పూలబజార్,చిన్నమార్కెట్,వస్టవున్ మీదుగా ఆలయానికి చేరుకున్నది,మహామంగళహారతి అనంతరం ఉత్సవం ముగిసింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేట్ విఠల్ శెట్టి,అర్చకులు హనువేష్ ఆచార్య,సత్యప్రియ,వేదవ్యాస,విశ్వహిందూ పరిషత్ నాయకులు మాళిగి వ్యాసరాజ్,భాను ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# బాబుకు కోవర్టుల టెన్షన్

విజయవాడ, జనవరి 13, (న్యూస్ పల్స్) చంద్రబాబు కు నలభై ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. అనుభవం పెంచుకున్నారు. కానీ అదే సమయంలో రాజకీయాల్లో శత్రువుల సంఖ్య కూడా చంద్రబాబుకు పెరిగింది. ఆయన పథ్నాలుగేళ్లు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలు, అవలంబించిన విధానాలు చంద్రబాబుకు వచ్చే ఎన్నికలకు శాపంగా మారనున్నాయేమోనని పిస్తుంది. శత్రువు లు ఒక్కరు కాదు అనేక మంది చంద్రబాబు మరోసారి సీఎం కాకూడదని కోరుకుంటు న్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఒంటరిగా అధికారంలోకి రాలేదు. ఆయన ఏదో ఒక పార్టీతో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. ఈసారి కూడా జనసేనతో కలసి వెళ్లాలని చంద్రబాబు డిసైడ్ అయిపోయా రు. నిన్న మొన్నటి వరకూ దానిని ఊహాగా నాలుగా కొట్టిపారేసినా ఆయన మాటలు, చేష్టలతో జనసేన లేనిది ఎన్నికలకు వెళ్లలేరనిపిస్తుంది. అయితే ఇప్పుడు చంద్రబాబుకు వ్యతిరేకంగా మరో కూటమి తయారయ్యేటట్లే కన్పిస్తుంది. దీని వెనక ఎవరున్నారన్నది పక్కన పెడితే వీరి ఉద్దేశ్యం చంద్రబాబు అధికారంలోకి రాకూడదన్నదే అంతిమలక్ష్యం. అవసర మైతే ఓట్లను చీల్చి అధికార పార్టీకి లబ్ది చేకూర్చాలన్న ఉద్దేశ్యం కనపడుతుం ది. చంద్రబాబుకు కనపడే శత్రువులు కొందరైతే, కనపడని శత్రువులు కూడా అనేక మంది ఉన్నారు. వీరంతా ఒక్కటైన ట్లు కనపడుతుంది. ముద్రగడ పద్మనాభం నేరుగా కొత్త పార్టీని పెట్టేందుకు ప్రయత్ని స్తున్నారు. అది సక్సెస్ అవుతుందో లేదో పక్కన పెడితే ఆయన నేరుగా చంద్రబా బుకు శత్రువుగానే కన్పి స్తున్నారు. ఆ కానీ గంటా శ్రీనివాసరావు లాంటి నేతలు చంద్రబాబుకు కనపడని శత్రువులం టున్నారు. వీరంతా కాపునేతలతో ఇటీవ ల తరచూ రహస్య సమావేశాలు జరుపు తున్నారు. వీరి అంతిమ లక్ష్యం ఒక్కటే. చంద్రబాబు ముఖ్యమంత్రి కాకూడదు. ఆయన సాయం తీసుకుని కాపు నేతను ముఖ్యమంత్రిగా చేసుకోవాలి. వారి టార్గెట్ అదే. చంద్రబాబు వల్ల రాజకీయంగా, ఆర్థికంగా నష్టపోయిన వారంతా ఒకచోటకు చేరుతున్నారు.




# రాష్ట్ర ప్రభుత్వాలకు అలెర్ట్



హైదరాబాద్, జనవరి 13, (న్యూస్ పల్స్ కరోనా కేసులు పెరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వాలను అలర్ట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. దేశంలో కోవిడ్ పరిస్థితిపై చర్చిస్తారు. ఆయా రాష్ట్రాల్లో పరిస్థితిని సమీక్షిస్తారు. ముఖ్యమంత్రులతో సమావేశం తర్వాత కేంద్రం కొత్త మార్గదర్శకాలు విడుదల చేయవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు కోవిడ్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూ విధించాయి. తమిళనాడులో ఆదివారాలు లాక్‌డౌన్ కొనసాగుతోంది.కరోనా కాలంలో చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యారు. కరోనా బారిన పడి ఆస్పత్రుల పాలైన వారు కొందరైతే.. ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడిన వారు మరి కొందరున్నారు. కోవిడ్ మహమ్మారి కారణంగా చాలా మంది ఉపాధి కోల్పోయి ఆర్థికంగా, తిండిలేక ఎన్నో కష్టాలను పడ్డారు. అదే అదనుగా భావించి కొందరు మోసగాళ్లు జనాలను బురిడికొట్టిస్తున్నారు. జనాలను కొత్త కొత్త పద్దతుల్లో మోసగిస్తున్నారు. మోసగాళ్లు బ్యాంకు ఖాతాలపై కన్నేసి ఖాతాలో ఉన్న డబ్బులన్ని తస్కరిస్తున్నారు.కరోనా సమయంలో మోసగాళ్లు కొత్తరకం మోసాలకు పాల్పడుతున్నారు. కోవిడ్ పేరుతో జనాలను బురిడి కొట్టిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో ఓ అంశం వైరల్ అయ్యింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కోవిడ్ ఫండ్స్ నుంచిరూ.5వేలు అందిస్తోందని కొందరు సోషల్ మీడియాలో మెసేజ్‌లను వైరల్ చేస్తున్నారు. దీనికి ఆ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు జనవరి 15వ తేదీ చివరి గడువు అని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఇలాంటి మెసేజ్‌లను, లింక్‌లను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ జనాలను మోసగిస్తున్నారు మోసగాళ్లు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి స్కీమ్ తీసుకు రాలేదు. మోసగాళ్లు సోషల్ మీడియాలో ఈ స్కీమ్ పేరుతో లింక్‌లను పెడుతూ ప్రజల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నా రు. ఎట్టి పరిస్థితుల్లో నమ్మి మోసపోవద్దని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోంది.

# ఏపీలో భారీగా పెరిగిన కరోనా కేసులు

అమరావతి: రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై వైద్యాధికారులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఏపీలో కొత్తగా 4,348 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనాతో ఒకరు మృతి చెందారు. ఇప్పటివరకు ఏపీలో మొత్తం 20,92,227 పాజిటివ్ కేసులు నవెూదయ్యాయి. కరోనాతో మొత్తం 14,507 మరణాలు సంభవించాయి. ప్రస్తుతం ఏపీలో



14,204 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా నుంచి 20,63,516 మంది రికవరీ చెందారు.


# సంపాదకీయం

శుక్రవారం 14 జనవరి 2022

## చక్రం తిప్పేందుకు.. శరద్ వ్యూహాలు....

దేశ రాజకీయాలలో శరద్ పవార్ స్థానం ప్రత్యేకం. ఆయనకు అన్ని పార్టీల నాయకులతోనూ దగ్గర సంబంధా లున్నాయి. ప్రధా ని నరేంద్ర మోడీ సైతం పవార్ 'ను సీనియర్ నాయకుడిగా గౌరవిస్తారు. గడచిన ఏడేళ్లలో ప్రధానితో ఎక్కువసార్లు భేటీ అయినా ప్రతిపక్ష నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది పవారే కావచ్చును. అనేక కెలక సమస్యల విషయంలో పవార్ సలహారాలు తీసుకుంటానని, మోడీనే ఆయనకు కితాబు నిచ్చారు.. అలాగే, కాంగ్రెస్ అధ్యక్షరాలు సోనియాగాంధీ , ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు పవార్' ను గౌరవిస్తారు. అదే సమయంలో పవార్, రాజకీయ చతురత సామాన్య మైనది కాదు. తిమ్మిని బమ్మిని చేయగల సమర్ధుడు. అయితే, అందుకే పవార్ ఎంత మంచి మిత్రుడో అంత గొప్ప శత్రువు కూడా అంటారు. అయినా అయన ప్రధాన్యతను ఎవరు కాదనలేరు. మహా రాష్ట్రలో, మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఇంకా మనుగడ సాగిస్తోందంటే , అందుకు పవా౦ర్ రాజకీయ చతురతే కారణం. అందుకే కావచ్చు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కేంద్రంలో బీజేపీకి ప్రత్యాన్మాయం ఏర్పాటు ప్రయత్నాలను పవార్ తోనే ప్రారంభించారు. ఆప్రయత్నాల సంగతి ఎలా ఉన్నా, ఇప్పుడు పవార్ మరోసారి జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పేందుకు సిద్ధమయ్యారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంగా ఉత్తర ప్రదేశ్' లో అధికార బీజేపీ సంక్షోభంలో పడిన వెంటనే పవార్ తెరమీదకు వచ్చారు. సంచలన ప్రకటన చేశారు. మంత్రి స్వామి ప్రసాద మౌర్య ఆయన తో పాటుగా మరో ముగ్గురు ఎమ్మెల్యేలు బీజేపీకి రాజీనామా చేసిన నేపథ్యంలో పవర్ బీజేపీ నుంచి మొత్తం 13 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారని, యూపీలో బీజేపీ ప్రధాన ప్రత్యర్ధి అఖిలేష్ యాదవ్ కంటే గట్టిగా చెప్పారు. అలాగే, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీతో కలిసి పోటీ చేయనున్నట్లు శరద్ పవార్ ప్రకటించారు. అలాగే, ఈ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ సహా మరి కొన్ని చిన్న పార్టీలతో కలిసి బరిలోకి దిగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో బీజేపీకి అతిపెద్ద సవాల్‌గా మారిన ఎన్సీపీ, యూపీ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించడంతో పాటు ఎస్పీతో జతకడతామని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. అలాగే మరో వంక గోవా లోనూ పావులు కదిపారు. గోవా శాసన సభ ఎన్నికల్లో పొత్తుల కోసం కాంగ్రెస్, టీఎంసీలతో చర్చిస్తున్నట్లు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) చీఫ్ శరద్ పవార్ చెప్పారు. తమకు కావలసిన స్థానాల జాబితాను ఆ పార్టీలకు అందజేశామని చెప్పారు. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. గోవాలో మార్పు అవసరమని చెప్పారు. బీజేపీ ప్రభుత్వాన్ని మార్చాలన్నారు. కలిసికట్టుగా పోటీ చేయాలనే అంశంపై ఎన్‌సీపీ, కాంగ్రెస్, టీఎంసీ మధ్య చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ తాజా పరిణామాలను గమనిస్తున్న రాజకీయా పరిశీలకులు బీజేపీ, కాంగ్రెస్లోయేతర ప్రత్యాన్మాయ కూటమి ఏర్పాటు జరిగితే, నాయకత్వాన్ని తమ చేతుల్లోకి తీసుకునేందుకు పవార్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు ' భావిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల క్రతువు ఇంకా పూర్తిగా ప్రారంభం కాలేదు. కేవలం ఎన్నికల షెడ్యూలు మాత్రమే విడుదలైంది. కానీ, ఇంతలోనే రాజకీయం చిత్ర విచిత్ర మలుపులు తిరుగుతోంది. ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తీరు పట్ల గుర్రుగా ఉన్న, కార్మిక శాఖ మంత్రి, బలమైన ఓబీసీ నేత స్వామి ప్రసాద్ మౌర్యతో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలకు ఒకే రోజు పార్టీకి గుడ్‌బై చెప్పారు. అంతే అయితే, అదో రకం, కానీ కథ అక్కడితో ముగియ లేదు. మంత్రి పదవికి రాజీనామా చేసిన మంత్రి మౌర్య, మరో ముగ్గురు ఎమ్మెల్యేలు సమాజ్ వాదీ పార్టీలో చేరడం ఖాయమని వార్త లొచ్చాయి. మరెవరో కాదు, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ట్విటర్ వేదికగా మౌర్య పార్టీలో చేరుతున్నారని ప్రకటించారు. ముహూర్తం కూడా నిర్ణయించారు. అయితే, ఇంతలోనే ఏమైందో ఏమో కానీ, తమ రాజీనామాపై వస్తోన్న వార్తలపై స్పందించిన మౌర్య, తాను కేవలం మంత్రిమండలి నుంచి మాత్రమే వైదొలిగానని, బీజేపీ పార్టీ సభ్యత్వానికి ఇంకా రాజీనామా చేయలేదని చెప్పారు. అలాగే, సమాజ్‌వాదీ పార్టీలో చేరే విషయమై కూడా ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. మరో రెండు రోజుల తర్వాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని మౌర్య యూపీ స్టోరీని కొత్త మలుపు తిప్పారు. దీని బట్టి చూస్తే అయన అటు బీజేపీతో ఇటు ఎస్పీతోనూ బేరసారాలు జరుపుతున్నారని అనుమానిన్చావలసి వస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, బీజేపీలో కొనసాగే ఆలోచన లేదన్న సంకేతాలు ఇచ్చారు. తన రాజీనామా బీజేపీలో ప్రకంపనలు సృష్టించిందని, రానున్న రోజుల్లో మరింత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడే అవకాశాలున్నాయని, మరో సంచలనానికి తెర తీశారు. ఆ విధంగా బీజేపీలో కొనసాగే ఆలోచన లేదని చెప్పకనే చెప్పారు. మౌర్య వ్యవహారం ఆలా ఉంటే ఆయనతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్దమైన ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరైన వినయ్ షాక్యా కిడ్నాప్‌కు గురైనట్లు వచ్చిన వార్తలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి. స్వయంగా ఆయన కుమార్తె రియానే బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన తండ్రిని తన బాబాయే అపహరించినట్లు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయనే తన తండ్రిని బలవంతంగా సమాజ్‌వాదీ పార్టీలో చేరుస్తున్నారని ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలను ఎమ్మెల్యే వినయ్ ఖండించారు. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని, తాను సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు. తన కుమార్తె చెప్పిందాంట్లో నిజం లేదని, తాను స్వామి ప్రసాద్ మౌర్య వెంటే ఉంటానని స్పష్టం చేసినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. మొత్తానికి యూపీ రాజకీయం, నాటకీయ పరిణామాల మధ్య మలుపులు తిరుగుతోంది

# ప్రమాదంలో కాటన్ బ్యారేజీ




రాజమండ్రి, జనవరి 13, (న్యూస్ పల్స్) గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసే కాటన్ బ్యారేజీ ప్రమాదంలో పడింది. మరమ్మతులు లేక.. రాను రాను బ్యారేజీ సామర్థ్యం తగ్గిపోతుంది. ఆధునీకరణకు నోచుకోక, మరమ్మతులకు గురై డేంజర్ పరిస్థితిలో పడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం బ్యారేజీ మనుగడ పెంచుతుందా ? కాసులిచ్చి కాపాడుతుందా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఉన్న కాటన్ బ్యారేజీ సామర్థ్యం, రోజు రోజుకు తగ్గిపోతుంది. కాటన్ బ్యారేజీ పునర్నిర్మాణం జరిగి అయిదు దశాబ్దాలు దాటుతున్నా.. ఆధునికీకరణకు నోచుకోలేదు. కాటన్ కలలరూపం.. పదికాలాలు సేవలందించాలంటే, బ్యారేజీలో నీటి విడుదల వేళ ఎదురవుతున్న సాంకేతిక లోపాలు అధిగమించాలి. ఉగ్ర గోదావరికి అడ్డుకట్ట వేసే గేట్ల సామర్థ్యం మరింత పెంచాలి. నిర్వహణ సమర్థంగా సాగేలా చొరవ చూపాలి. ఈ పనులు అన్ని చేపట్టాలంటే.. ముందు మరమ్మతులకు ప్రభుత్వం తక్షణం నిధులు విడుదల చేయాల్సి ఉంది.తూర్పు- పశ్చిమ- మధ్య డెల్టాల పరిధిలో 10 లక్షల 16 వేల ఎకరాలకు కాటన్ బ్యారేజీ ద్వారా సాగునీరు అందుతోంది. జిల్లాలో ఖరీఫ్- 2021లో 136 టీఎంసీల నీటిని ఆయకట్టుకు అందిస్తే.. సముద్రంలోకి 2 వేల 463 టీఎంసీలు వదిలేశారు. తూర్పుగోదావరి జిల్లాలో 4 లక్షల 21 వేల ఆయకట్టు ఉంటే.. ఈ రబీలో ఈ జలాలే కీలకంగా మారాయి. ఇక బ్యారేజీపై ప్రయాణం అంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరు కిలోమీటర్లు పొడవు ఉన్న రోడ్డు అధ్వాన్న స్థితి చేరింది. బ్యారేజీకి మరమ్మతులు చేపట్టి మనుగడ పెంచాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు.డ్రిప్-2 కింద 2019లో 61 కోట్ల రూపాయలతో ప్రతిపాదన పంపారు. ఈ నిధులతో బ్యారేజీకి 175 స్పిల్‌వే గేట్లు ఉన్నాయి. ఇవి తుప్పుపట్టి రంధ్రాలు పడ్డాయి. గేట్లకు అనుసంధానంగా ఐరన్ రోప్, బేరింగ్‌ల వ్యవస్థ ఉంది. వీటిని పునరుద్ధరిస్తే గేట్లు తీయడం.. మూయడం సులువై.. లీకేజీలు అరికట్టే వీలుంది. గేట్ల నిర్వహణకు వీలుగా విద్యుత్తు ఆపరేషన్ సిస్టమ్ పునరుద్ధరించాలి. సాంకేతికతతో కూడిన కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం, జనరేటర్లు అందుబాటులోకి తేవాలి. ఎక్స్‌స్ట్రాన్షన్ జాయింట్లు పనితీరు సమీక్షించాలి. వరద తగ్గిన తర్వాత బురద పోయేలా చూసే మూడు స్కవర్ స్లూయిస్‌లు పటిష్టపరచాలి.దిదిమూడు డెల్టాలకు మూడు హెడ్ స్లూయిస్‌ల తలుపుల మరమ్మతులు చేయాలి.6 కిలో మీటర్లు బ్యారేజీ సుందరీకరణ కింద ధవళేశ్వరం-విజ్జేశ్వరం రోడ్డు పునరుద్ధరించాలి. తక్షణం నిధులు విడుదల చేస్తే ఈ పనులు అన్ని పూర్తి చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం నుండి వంద కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావాల్సి ఉందని, వస్తే పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని అంటున్నారు ఇరిగేషన్ అధికారులు. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏబీ పాండ్యా ఆధ్వర్యంలోని డ్యామ్ సేఫ్టీ కమిటీ రెండు రోజులు బ్యారేజీని సందర్శించింది. కమిటీ ఈ మేరకు ఓ నివేదిక సిద్ధం చేస్తుంది. త్వరలో ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నారు. డ్యామ్ సేఫ్టీ కమిటీ సందర్శనతో.. ఇప్పటికైనా కాటన్ బ్యారేజీ మరమ్మతులకు నోచుకుంటుందనే భరోసా దక్కుతుందనేది అందరి ఆకాంక్ష.

# ఆనందయ్య... ఆనందం..ఆవిరి

నెల్లూరు, జనవరి 13, (న్యూస్ పల్స్) ఒకప్పుడు అహో ఆనందయ్య.. ఓహో ఆనందయ్య అన్నారు. ఆయుష్ శాఖ అధికారులే ఆయన మందు భేష్ అంటూ కితాబు ఇచ్చారు. ఇప్పుడు మాత్రం నోటీసులు ఇస్తున్నారు. జగన్ ప్రభుత్వమే ఆనందయ్య మందును కనుమరుగు చేసే కుట్ర చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆనందయ్యపై వేధింపులు ఆపాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఇంతకీ అసలేం జరిగిందంటే.... కరోనా సెకండ్ వేవ్ సమయంలో మ్యాన్ ఆఫ్ ది ఏపీగా నిలిచారు ఆనందయ్య. వనమూలికలతో మందు తయారు చేసి కొవిడ్ బాధితులను క్షణాల్లో కోలుకునేలా చేశారు. అంతే, ఆయనుండే కృష్ణపట్నానికి వేల సంఖ్యలో జనం క్యూ కట్టారు. ఆ వెంటనే అల్లోపతి మాఫియా కూడా రంగంలోకి దిగినట్టుంది. ఉన్నట్టుండి ఆనందయ్యను వారాల తరబడి ఏపీ పోలీసులు అదుపులో ఉంచుకున్నారు. రహస్యంగా మందును తయారు చేయించి.. వైసీపీ ఎమ్మెల్యేలు తమ వారికి పంచుకున్నారు. ఆయుష్ శాఖ సైతం పరిశోధనలు చేసి.. అది ఆయుర్వేదం కాకున్నా.. ఆనందయ్య మందు ఓకే అంటూ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కానీ, కొంతకాలానికి ఆనందయ్య పేరు మాయం. ఆయన మందూ మాయం. లేటెస్ట్‌గా ఒమిక్రాన్ వేరియంట్ అటాక్ చేయడంతో ఆనందయ్య మళ్లీ తెరమీదకు వచ్చారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఆనందయ్య మందు పంపిణీ చేస్తున్నారని సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. పైనుంచి ఆదేశాలు వచ్చాయో ఏమో గానీ.. ఆయుష్ శాఖ ఈసారి సీరియస్‌గా స్పందించింది. ఆనందయ్య మందుతో 48 గంటల్లో ఒమిక్రాన్ తగ్గిస్తామంటూ సోషల్ మీడియాతో ప్రచారం చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ఒమిక్రాన్‌కు ఆనందయ్య మందు ఇస్తున్నట్టు తెలిసింది. మందుల తయారీకి ఆనందయ్య అనుమతి తీసుకోలేదు. ఆయుర్వేద మందులుగా ఆనందయ్య చెప్పడం చట్టవిరుద్ధం. ఒమిక్రాన్ పేరిట మందు ఇవ్వకూడదని తెలిపాం. ఆనందయ్య దగ్గర శాస్త్రీయ ఆధారాలు ఉంటే ఇవ్వాలని అడిగాం. అందుకే నోటీసులు ఇచ్చాం" అని ఆయుష్ శాఖ తెలిపింది.

# గుంటూరులో కార్పొరేటర్ల దందా

గుంటూరు, జనవరి 13, (న్యూస్ పల్స్)దశాబ్దకాలంగా అధికారుల పాలనలో ఉంది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్. ఎన్నికలు జరిగాక.. కొత్త పరిపాలన అందిస్తామని ప్రమాణం చేసి మరీ వాటాల వసూళ్లలో కొత్త పుంతలు తొక్కిస్తున్నారట కొందరు కార్పొరేటర్లు.అధికారుల పాలనలో ఉన్నప్పుడు ఏ పనికైనా.. సీక్రెట్‌గా ఆఫీసర్స్ ట్యాక్స్ వసూలు చేసేవారని ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో నగరంలో వేసిన రోడ్లలో పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది ఓపెన్ సీక్రెట్. ఆ ప్రాంతంలోని పెద్దల నుంచి లోకల్ కాంట్రిబ్యూషన్ పేరుతోనే 20 నుంచి 30 శాతం కమిషన్ వసూలు చేసేవారట. అడిగేవాళ్లు లేకపోవడంతో ఇలా పదేళ్లపాటు ప్రజలను పిండేశారని చెబుతారు. ఒక్క రోడ్లే కాదు.. అనుమతులు లేని భవనాలను కాపాడటానికి సైతం పెద్ద మొత్తంలో ఆఫీసర్స్ ట్యాక్స్ వసూలు చేసేవారట. ఇవన్నీ కళ్లారా చూసిన కొందరు స్థానిక నేతలు.. మొన్నటి ఎన్నికల్లో కార్పొరేటర్లుగా ఎన్నికయ్యారు. అన్ని అంశాలను ఆకళింపు చేసుకుని.. కార్పొరేటర్లుగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దుకాణం తెరిచేశారట.నిర్మాణంలో ఉన్న భవనాలు.. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లు.. తమ డివిజన్ పరిధిలో ఉన్న ఇతర కట్టడాలను జల్లెడపట్టి ఓ జాబితా సిద్ధం చేశారట. మీ భవనంలో ఈ లోపం ఉంది.. ఆ గీత దాటారు.. పాలనా అనుమతి లేదు అని బెదరగొట్టి.. అదరగొట్టి వసూళ్ల పర్వం మొదలుపెట్టారట కార్పొరేటర్లు. ఇదేకాదు? కొత్త బిల్డింగ్ కట్టాలన్నా.. షాప్ ఓపెన్ చేయాలన్నా ' నా సంగతి ఏంటి?'.. నా వాటా ఉంటుందిగా అని ఓపెన్‌గానే అడిగేస్తున్నారట. కొత్తగా కార్పొరేటర్లు అయిన కొద్దిమందిని పక్కనపెడితే.. ఎమ్మెల్యేల ఆశీసులతో కార్పొరేటర్లు అయినవాళ్లు, రాజకీయంగా ముదిరిపోయిన కార్పొరేటర్లు తగ్గేదే లేదన్నట్టుగా వసూళ్లు చేస్తున్నారట. దీంతో గుంటూరు ట్యాక్స్ పరాకాష్టకు చేరుకున్నట్టు సమాచారం.గుంటూరులోని ఆర్టీసీ కాలనీలో 2020లో శంకుస్థాపన చేసిన భవనానికి 2021 డిసెంబర్‌లో గుంటూరు ట్యాక్స్ వసూలు చేశారట. బ్రాడీపేటలో షాప్‌ల బోర్డులు పీకించడంతోపాటు.. కొత్తపేటలో కారు గ్యారేజీ యజమానిని బెదిరించడం.. తదితర ఘటనలను ఉదహారణాలుగా చెబుతున్నారు జనం. ఆయా డివిజన్లకు కార్పొరేషన్ అధికారులు వచ్చినా.. టౌన్‌ప్లానింగ్ అధికారులు వచ్చినా.. తమ పర్మిషన్ లేకుండా ఎలా వస్తారని కొందరు కార్పొరేటర్లు నిలదీస్తున్నారట. దీంతో బాధిత అధికారులు తాము ఉద్యోగం చేయాలా వద్దా అని మేయర్ దగ్గర పంచాయితీ పెడుతున్నట్టు తెలుస్తోంది. ఒకరిద్దరు ఆఫీసర్లు సెలవులు, ట్రైనింగ్ పేరుతో గుంటూరు నుంచి జంప్‌సమస్య పెద్దది అవుతుందని అనుకున్నారో ఏమో.. అధికారులకు, కార్పొరేటర్లకు మధ్య గ్యాప్ పెరగకుండా.. సయోధ్య చేసేందుకు ఇద్దరు పెద్దలు అవగాహనా శిబిరం ఏర్పాటు చేశారట. అక్కడా రాజీ కుదరలేదట. పైగా మీటింగ్ ఏర్పాటు చేసిన ఆ ఇద్దరూ.. భవన నిర్మాణదారులు, స్థానిక వ్యాపారులపై చిందులేశారట. ఇదేం పంచాయితీ అని స్థానికులు బెదిరిపోతున్న పరిస్థితి ఉంది. మరి.. గుంటూరు ట్యాక్స్ దినదిన ప్రవర్ధమానం అవుతుందో లేక పార్టీ పెద్దలే నాటకీయంగా ముగిస్తారో చూడాలి

# పుట్టపర్తిలో పొలిటికల్ రచ్చ

అనంతపురం, జనవరి 13, (న్యూస్ పల్స్) అదో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం.. దేశ, విదేశాల భక్తుల ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత వాతావరణం ఉంటుంది. సరిగ్గా ఇక్కడే ఇప్పుడు ఒక స్మశానంతీవ్ర వివాదస్పదంగా మారింది. ఆ స్మశానం చుట్టూనే ఇప్పుడు రాజకీయ నాయకులు మాటల తూటాలు పేలుస్తున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అనుకోవడం కాదు.. ఎవరైనా అడ్డొస్తే తాట తీయండని అధికార పార్టీ ఎమ్మెల్యే బహిరంగ పిలుపునిస్తున్నారు. అసలేంటి ఆధ్యాత్మిక కేంద్రంలో ఇలాంటి స్మశాన రాజకీయాలు..పుట్టపర్తి? ప్రపంచ ఆధ్యాత్మిక పటంతో పాటు సేవా కార్యక్రమాల్లో ఒక ప్రత్యేక స్థానం ఉన్న ప్రాంతం. ఇక్కడ సాయిరాం అన్న నామం తప్ప మరేమి ఉండదు. నిత్యం దేశ విదేశాలకు చెందిన భక్తుల సాయి చింతనతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే పుట్టపర్తిని ప్రశాంతి గ్రామ్ అని కూడా ఉంటారు. కానీ ఇలాంటి ప్రశాంతమైన పుట్టపర్తిలో ఒక స్మశానం కేంద్రంగా అగ్గి రాజుకుంది. ఇక్కడి రాజకీయ నాయకులు పుట్టపర్తికున్న ప్రాధాన్యత మరచి రాజకీయ నిప్పురవ్వను రాజేశారు. కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఈ స్మశానంలో జరుగుతున్న ఫైట్ సీన్ లో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఒక వైపు.. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి సహా మిగిలిన పార్టీలన్నీ ఒక వైపు మారాయి.ఇంతకీ వివాదం ఏంటంటే.. పుట్టపర్తిలో స్మశానం ఊరి నడిబొడ్డున ఉంది. అది కూడా కేవలం రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. పుట్టపర్తి జనాభాకు ఇది ఏమాత్రం సరిపోవడం లేదు. అయితే ఇలాంటి చోట కొంత ఖాళీ స్థలం ఉండటంతో అక్కడ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇదిగో ఈ నిర్ణయమే ఇప్పుడు అగ్గి రాజేసిందిఇంత పెద్ద పట్టణానికి ఉన్నది ఒక్కటే స్మశాన వాటిక. అది కూడా కుచించుకుపోయింది. ఇప్పుడు అందులో హెల్త్ క్లీనిక్ అంటే ఎలా అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అది కూడా స్మశానంలో ఆసుపత్రి ఎవరైనా నిర్మిస్తారా అని నిలదీస్తున్నారు. ఇదే అంశంపై పుట్టపర్తిలో రెండు వారాలుగా ఆందోళనలు కూడా చేస్తున్నారు. ఏకంగా బంద్ కు కూడా పిలుపునిచ్చారు. ఈ బంద్ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని అరెస్ట్ కూడా చేశారు. ప్రతిపక్షాలు ఈ స్థాయిలో వ్యతిరేకిస్తున్నా.. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాత్రం ఇక్కడ హెల్త్ సెంటర్ నిర్మించి తీరుతాం అంటున్నారు. దీనికి కొన్ని లాజిక్స్ కూడా చెబుతున్నారు. గతంలో 7ఎకరాలు ఉన్న స్మశానం.. టీడీపీ పాలనలో ఒక ఎకరానికి వచ్చిందన్నారు. ఇప్పుడు ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి కడితే.. వీరెవరు అడ్డుకోవడానికి అంటూ ప్రశ్నిస్తున్నారు. తాను సమాధానం చెప్పాల్సింది ప్రజలకు మాత్రమే అని, ఇలాంటి వెధవలకు కాదంటూ ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. అంతే కాదు "హెల్త్ సెంటర్ పనులకు అడ్డొస్తే.. పిడి గుద్దులు కొట్టండి.. ఇటు వైపు రాకుండా తరిమికొట్టండి" అంటూ బహిరంగ వేదికలోనే తమ శ్రేణులకు పిలుపునిచ్చారు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి.ప్రస్తుతం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు మరింత దుమారాన్ని రేపాయి. మాజీ మంత్రి పల్లె కూడా దీనికి అదే స్థాయిలోనే రియాక్ట్ అయ్యారు. నియోజకవర్గంలోని పుట్టపర్తి, ఓబుళదేవర చెరువు, కొత్తచెరువు, నల్లమాడ మండలాలలో ఎంత భూములు కబ్జాల చేసింది చిన్న పిల్లవాడిని అడిగినా చెబుతాడన్నారు. అవినీతి మచ్చలేని తనపై అసత్య ఆరోపణలు చేస్తారా అంటూ ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. తనను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకి లేదంటే చురకలంటించారు పల్లె. బీజేపీ నాయకుల కూడా దీనిపై అదే స్థాయిలో స్పందించారు. కాషాయ దళంపై ఈగ వాలినా చూస్తూ ఊరుకునేది లేదని తెగేసి చెప్పారు. టచ్ చేస్తే పరిణామాలు వేరేగా ఉంటాయని హెచ్చరించారు.ఇప్పుడు ఈ రగడ ఇంకో టర్న్ కూడా తీసుకుంది. కుటుంబ పెద్దల సమాధులు తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు సెంటిమెంట్ రాజేస్తుండటం వివాదం మరింత ముదిరేలా చేస్తున్నాయి. ఇలా ప్రశాతంగా ఉన్న ప్రశాంతి గ్రామ్ లో స్మశానం చుట్టూ రాజకీయ రగడ చేస్తూ రచ్చ చేస్తున్నాయి.. రాజకీయ పార్టీలు. మరి ఈ వివాదం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# ఓట్లు చీల్చేందుకు ముద్రగడ ఎత్తులా



కాకినాడ, జనవరి 13, (న్యూస్ పల్స్) ముద్రగడ కొత్త పార్టీ పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లే కన్పిస్తుంది. ఆయన దళిత, బీసీ లను కలుపుకుని ఒక కొత్త పార్టీని ఏపీలో నెలకొల్పాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లే ఉంది. కాపులు ఒక్కరే రాజ్యాధికారాన్ని సాధించలేరని, బీసీ, ఎస్సీలను కలుపుకుని వెళితే ఖచ్చితంగా అధికారం దక్కుతుందని భావిస్తున్నారు. ఆయన దళిత, బీసీ నేతలతో కూడా చర్చలు జరుపుతున్నట్లు ఆయన లేఖలను బట్టి తెలుస్తోంది. ఒకవైపు ఏపీ రాజకీయాలు హీటెక్కాయి. టీడీపీ, జనసేన పొత్తులతో వచ్చే ఎన్నికలకు ముందుకు వెళతాయని ప్రచారం జరుగుతుంది. చంద్రబాబు కూడా పొత్తులకు సిద్ధమని ప్రకటించారు. జనసేన కూడా దాదాపు అదే ఆలోచనలో ఉంది. జనసేన అంటేనే కాపులు మద్దతిచ్చే పార్టీ. పవన్ కల్యాణ్ కు అన్ని కులాలు, మతాల్లో అభిమానులున్నా, ఆ పార్టీకి కాపు ముద్ర పడిపోయింది. కాపుల ఓట్లను చీల్చేందుకు ముద్రగడ కొత్త పార్టీ పెడుతున్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. పవన్ కల్యాణ్ ప్రభావం కేవలం రెండు జిల్లాల్లోనే ఉంటుందని వైసీపీనేతలు అంచనా వేస్తున్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనే ఆయనకు క్యాడర్ కాని, ఓటు బ్యాంకు కాని ఉంది. రెండు పెద్ద జిల్లాలు. మిగిలిన ప్రాంతాల్లో ప్రభావం చూపగలిగే స్థాయిలో జనసేన లేదన్నది విశ్లేషకుల అభిప్రాయం కూడా. టీడీపీ, జనసేన కలిసినా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆ కూటమిని దెబ్బతీయడానికి ముద్రగడ కొత్త ప్లాన్ వేశారని టీడీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. కాపు నేతగా... కాపు సామాజికవర్గంలో పట్టుంది. ఆయనను తమ నాయకుడిగా ఇప్పటికీ 80 శాతం మంది కాపు ప్రజలు చూస్తారు. ఆయన పార్టీ పెడితే కాపు కులం ఓట్లలో చీలిక రావడం ఖాయం. అది మరోసారి వైసీపీకి అనుకూలంగా మారేదీ ఖాయమే. ముద్రగడ పద్మనాభంకు తొలి నుంచి చంద్రబాబు పొడ గిట్టదు. బాబు జనసేనతో లవ్ ట్రాక్ ప్రారంభించిన తర్వాత ముద్రగడ తన ట్రాక్ ను కూడా వేగంగా మార్చుకుంటూ వస్తున్నారని టీడీపీ అనుమానిస్తుంది. మరి ముద్రగడ కొత్త పార్టీ పెడతారా? లేదా? అన్నది పక్కన పెడితే టీడీపీకి మాత్రం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.

# టీడీపీ నేత చంద్రయ్య హత్యను ఖండించిన లోకేష్

అమరావతి గుంటూరు జిల్లా మాచర్లలో టీడీపీ నేత చంద్రయ్య దారుణ హత్యపై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ స్పందించారు. హత్యా రాజకీయాల వారసుడు జగన్ రెడ్డి సీఎం అవ్వడంతో ప్రజలకు, ప్రతిపక్షాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.ప్రశ్నించే వారిపై దాడులు, పోరాడే వారిని అంతమొందించడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. పాలనతో ప్రజల్ని మెప్పించలేక ప్రభుత్వాన్ని ఎండగడుతున్న వారిని చంపి ప్రతిపక్షం గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గం గుండ్లపాడు గ్రామంలో వైసీపీ ఫ్యాక్షన్ మూకలు టీడీపీ గ్రామ అధ్యక్షుడు తోట చంద్రయ్యని దారుణంగా హత్య చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘోరానికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. అరాచకం రాజ్యమేలుతున్న మాచర్ల నియోజకవర్గంలో ప్రశాంతత కోసం అందరూ ఒక్కటై పోరాడాలని పిలుపునిచ్చారు. చంద్రయ్య కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.



## శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశి



కర్నూలు శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మవార్లకు రావణ వాహన సేవ నిర్వహించారు. ఆలయ ఉత్తరభాగంలో రావణ వాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు జరిపారు. మాడవీధుల్లో స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. భక్తులు స్వామి అమ్మవారిని ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ఏర్పాటుచేసారు. వేకువజామునే శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజాదికాలు నిర్వహించారు. ఉదయం 3 గంటల నుండి ఆలయ ద్వారాలు తెరిచి మంగళవాయిద్యాలు అనంతరం 3 30 నిమిషాలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. మహా మంగళహారతి తర్వాత శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖ మండపంలో ఉత్తరముఖంగా వెన్ చెంబు చేయించి పూజాదికాలను జరిపించారు. ఈ పూజాదికాలు లో ముందుగా అర్చకస్వాములు వేదపండితులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పట్టించారు ఉత్సవంలో భాగంగా ఉత్సవమూర్తులను స్వామి వారి ఆలయ ముఖమండపం ఉత్తర ద్వారం నుండి వెలుపలకు తోడ్కొని వచ్చి రావణ వాహనంపై ఆశీనులను చేసి ఆలయ ఉత్సవాన్ని జరిపించారు .భక్తులకు శ్రీ స్వామివారి అమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున బలిపీఠం సమీపంలో వెన్ చెంబు చేయించారు.

## ఎలుగుబంటి హల్ చల్

శ్రీశైలం శ్రీశైలం మండలం సున్నిపెంట లో బుధవారం రాత్రి ఎలుగుబంటి హల్ చల్ చేసింది. శ్రీశైల మాత హై స్కూల్, పెట్రోల్ బంకు సమీపంలో ఎలుగు బంటి తిరగడంతో స్థానికులు భయాందోళనలో పడ్డారు. అటవీశాఖ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చారు దాంతో అటవీ శాఖ సిబ్బంది వచ్చి డప్పులు వాయించి, "బాణాసంచా" పేల్చి ఎలుగుబంటిని అడవిలోకి తరిమారు. తరచూ ఎలుగుబంట్లు రాత్రి సమయాల్లో సున్నిపెంట రోడ్లపై తిరగడంతో ప్రజలు అందోళన చెందుతున్నారు.

## ప్రైవేటు బస్సులపై ఆర్టీయే దాడులు

విశాఖపట్నం పండుగలు వచ్చిదంటే చాలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యాజమాన్యాలు టికెట్ల ధరలను అమాంతంగా పెంచేసి సామాన్యుడు జేబుకు చిల్లుపెడుతుం టాయి.పండుగ సమయాల్లో సుమారు టికెట్ల ధరలో సుమారు 50 శాతం అధి కంగా వసూలు చేస్తుంటారు. అయితే అలాంటి ప్రైవేట్ ట్రావెల్స్పై ఆర్టీఏ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. తాజాగా ఏపీలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహించారు.విశాఖ ఆగనంపూడి టోల్గేట్ వద్ద రవాణాశాఖ తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించని 13 ట్రావెల్స్ బస్సులకు జరిమానా విధిం చారు. ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ఈ తనిఖీల్లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా విశాఖప ట్నంలోని అగనంపూడి టోల్గేట్ దగ్గర తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని 13 బస్సులకు జరిమానా విధించారు.దీనితో పాటు గుంటూరు కాజా టోల్ప్లాజా దగ్గర ఆర్టీఏ వాహనా ల తనిఖీలు కూడా నిర్వహించారు. పత్రాలు లేని వాహనాలకు జరిమా నాలు విధించారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి

తిరుమల వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజామునే మాజీ ఎంపీ మేకపాటి రాజామోహన్ రెడ్డి సహా కుటుంబ సమేతంగా మంత్రి గౌతమ్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఇల వైకుంఠాన్ని తలపించే విద్యుద్దీప కాంతుల మంత్రి తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మేకపాటి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సింహాచలంలో ముక్కోటి ఏకాదశి

సింహాచలం సింహాచలం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సింహాద్రి అప్పన్న గురువారం ఉత్తర ద్వారంలో వైకుంఠవాసునిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనువంశిక ధర్మకర్తల తొలి దర్శనం కల్పించిన అనంతరం ఉదయం ఐదు నుంచి పది గంటల వరకు సామాన్య భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ఉత్తర ద్వారాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక క్యూలైన్లు సిద్ధమయ్యాయి. ఉత్తర ద్వార దర్శనానికి సుమారు 50 వేల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా. వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నిత్యకల్యాణంతో సహా ఇతర అన్ని రకాల ఆర్జిత సేవలు నిలిపేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు



# కరోనా నిబంధనలకు దూరంగా జనాలు



శ్రీకాకుళం, జనవరి 13, (న్యూస్ పల్స) ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వీరవిహారం చేస్తోంది. అందుకే నైట్ కర్ఫ్యూ విధించింది. సంక్రాంతి సందర్భంగా రిలాక్సేషన్ ఇచ్చింది. ఇదే ఒమిక్రాన్, కరోనా మహమ్మారికి కలిసి వచ్చేలా కనిపిస్తోంది. ఏపీలోని శ్రీకాకుళంలో కరోనా బాధితులు లేని ఇల్లు లేదు . ఇబ్బంది పడని ఫ్యామిలీ కనిపించదంటారు. ఫస్ట్, సెకండ్ వేవ్ లో జనాల జీవితాలను ఛిద్రం చేసింది ఈ కోవిడ్ . అయినా ప్రజల తీరులో మార్పు రాలేదు. గతాన్ని మరచిన ప్రజలు, విచ్చలవిడిగా కోవిడ్ రూల్స్ బ్రేక్ చేస్తున్నారు. కనీసం మాస్క్ కూడా ధరించకుండా షాపింగ్ లకు ఎగబడుతున్నారు. ఒమిక్రాన్ రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్న హెచ్చరికలను లైట్ తీసుకుంటు న్నారు. ఆదివారం వస్తుందంటే చాలు షాపింగ్‌లంటూ షాపింగ్ మాల్స్, మార్కెట్లలో విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు.సంక్రాంతి పండగ వచ్చేసింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారితో శ్రీకాకుళంలో జనం కిటకిటలాడుతున్నారు. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా నడుస్తున్న ప్రజలతో, రోడ్లు రద్దీగా మారుతున్నాయి. కిక్కిరిసిన కోనుగోలు దారులతో షాపింగ్ మాల్స్ దర్శనం ఇస్తున్నాయి . అంతా బావుంది కానీ, కొవిడ్ నిబంధనలు మాత్రం గాలికి వదిలేస్తున్నారు. కొవిడ్ వ్యాప్తి కంట్రోల్ కు మాస్క్ ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. పది రూపాయల మాస్క్ తో ముక్కు, మూతి మూసుకోవడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు పట్టణ జనం. కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ముప్పు పొంచి ఉందని, మాస్క్ తప్పనిసరి అని మొత్తుకుంటున్నారు వైద్య నిపుణులు.శ్రీకాకుళం జిల్లాలో తాజా గణాంకాలు ప్రకారం కొవిడ్ మహమ్మారి కారణంగా ఇప్పటి వరకూ 792 మంది వరకూ మరణించారు. ఫస్ట్ , సెకెండ్ వేవ్ లలో 12లక్షల 38 వేల కేసులు జిల్లాలో నమోదయ్యాయి. థర్డ్ వేవ్ ముప్పు ఏ విధంగా ఉంటుందో ఊహకు అందడం లేదు. కానీ, ఉపద్రవం ముంచుకు రాకముందే జాగ్రత్తలు అవసరం. ఒమిక్రాన్ విజృంభిస్తున్న తరుణంలో కట్టడి చర్యలకు, ప్రభుత్వం మరోసారి ఉపక్రమించింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలనే నిబంధనను విధించింది. మాస్క్ లేకుండా విచ్చలవిడిగా తిరిగే వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తుంది.పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తోంది. అయినా ప్రజలలో నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుంది..చాలామంది మాస్క్ లు పెట్టుకునేందుకు సుముఖత వ్యక్తం చేయటం లేదు . కనీసం సభలు, శుభకార్యాలు, షాపింగ్ మాల్స్ లో కూడా మాస్క్ ధరించడం లేదు. థర్డ్ వేవ్ తప్పదని.. ఎవరికి వారు మాస్క్ ధరించి స్వీయ రక్షణ పొందాలని నిపుణులు సూచిస్తున్నారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# బెజవాడ పార్లమెంట్ లో అభ్యర్థులు ఎవరు

విజయవాడ, జనవరి 13, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి తిరుగులేకుండా ఉంది. మొన్నటి ఎన్నికల్లో 151 శాసనసభ స్థానాలను, 22 పార్లమెంటు స్థానాలను గెలుచుకుని ఊపు మీద ఉంది. వచ్చే ఎన్నికల్లో అంత కాకపోయినా విజయానికి తగినన్ని సీట్లు వచ్చే అవకాశాలు వైసీపీకి ఉన్నాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే మరోసారి వైసీపీ విజయం ఖాయమని రాజీకీయ పండితులు కూడా అంటున్నారు. ఎన్ని పొత్తులతో కూటమి ఏర్పడినా మరోసారి జగన్ కు గెలుపు ఖాయమంటున్నారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది కాబట్టి పరిస్థితులు మారతాయేమో చెప్పలేం. . అయితే 175 నియోజకర్గాల్లో వైసీపీకి బలమైన నేతలున్నారు. క్యాడర్ ఉంది. అలాగే 25 పార్లమెంటు స్థానాల్లోనూ వైసీపీకి ఇబ్బంది లేదు. కానీ ఒక చోట మాత్రం అభ్యర్థిని కొత్తగా వెతుక్కోవాల్సిన పరిస్థితి. అదే విజయవాడ పార్లమెంటు స్థానం. విజయవాడ పార్లమెంటు స్థానం గత ఎన్నికల్లోనూ వైసీపీకి దక్కలేదు. ఇది కమ్మ సామాజికవర్గానికి రిజర్వ్ అయిన సీటుగానే చూడాలి. విజయవాడ పార్లమెంటు ఆవిర్భావం నాటి నుంచి ఎక్కువ మంది ఆ సామాజికవర్గానికి చెందిన వారే ఎంపీగా ఎన్నికయ్యారు. జగన్ కూడా గత ఎన్నికల్లో అదే ప్రయోగం చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త పొట్లూరి వరప్రసాద్ ను ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దించారు. కానీ ఆయన టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని చేతిలో ఓటమి పాలయ్యారు.పార్లమెంటు పరిధిలోని అధిక శాతం నియోజకవర్గాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు గెలిచినా ఎంపీ అభ్యర్థి మాత్రం గెలవలేదు. సరే.. ఎన్నికల తర్వాత వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా ఆయన జాడ మాత్రం లేదు. ఈసారి మారుస్తారా? పార్టీలో యాక్టివ్ గా లేరు. తన వ్యాపారాలకే పరిమితమయ్యారు. పొట్లూరి వరప్రసాద్ పేరు వైసీపీ పేజీ నుంచి డిలీట్ చేసేశారు. ఇప్పుడు కొత్తవారిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే సంప్రదాయానికి భిన్నంగా ఈసారి కమ్మేతర అభ్యర్థిని జగన్ ఎంపిక చేస్తారని తెలిసింది. బీసీ సామాజికవర్గానికి చెందిన వారికి టిక్కెట్ ఇచ్చే అవకాశముందంటున్నారు. కమ్మ సామాజికవర్గంలో వైసీపీకి సరైన అభ్యర్థి దొరకకపోవడమే దీనికి కారణమని చెబుతున్నారు. మొత్తం మీద వైసీపీకి విజయవాడ ఎంపీ అభ్యర్థి ఎవరన్న చర్చ పార్టీలో ఇప్పటి నుంచే మొదలయింది.

# పండగల పేరట జనసమూహము లోనికి వెళ్లి కరోనా ముప్పు తెచ్చుకోవద్దు

**కరోన కట్టడి పాటించండి -సంపూర్ణ ఆరోగ్యంగా ఉండండి**

**నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

ఆళ్లగడ్డ జనవరి 13పండగల పేరట జనసమూహము లోనికి వెళ్లి కరోనా ముప్పు తెచ్చుకోవద్దు. అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.గురువారం ఆళ్లగడ్డ మండలం అహోబిలం క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలకు నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ వెంకట్ రెడ్డి. ఆళ్లగడ్డ తహసీల్దార్ రమేష్ రెడ్డి. రుద్రవరం తహసీల్దార్ వెంకట సాయి. ఆళ్లగడ్డ ఎంపీడీవో సుబ్బారెడ్డి లతో కలిసి అక్కడ హాజరైన భక్తులకు కోవిడ్ నియంత్రణ ప్రక్రియ గురించి తెలియజేశారు.నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అహోబిలం చేరుకున్న ప్రభుత్వ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డిని కలిసి ఈ ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనె భక్తులకు కోవిడ్ నియంత్రణ ప్రక్రియ గురించి తెలియజేస్తున్నామని తెలియజేశామన్నారు.అనంతరం నంద్యాల సబ్ కలెక్టర్. చాహత్ బాజ్ పాయ్. మాట్లాడుతూ. పండగల పేరట జనసమూహము లోనికి వెళ్లి కరోనా ముప్పు తెచ్చుకోవద్దు అని భక్తి భావం ఉండడం మంచిదే కానీ మన ఆరోగ్యాన్ని కూడా మనము చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉ ందన్నారు ఎక్కువ జనసమూహంలో వెళ్లడం వల్ల కారోన విజృంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారుప్రస్తుతం 15 - 18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు కోవాక్సిన్ తొలి డోసు వేస్తున్నారు.నంద్యాల రెవిన్యూ డివిజన్ లోని విద్యా సంస్థల్లో పదో తరగతి, ఇంటర్ తో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న వారంతా అధిక శాతం ఉన్నందున ఆయా విద్యా సంస్థల్లో వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు..ఈ విద్యార్థులందరికి , వ్యాక్సిన్ వేయించేలా చూడాల్సిన బాధ్యత ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్‌ల దేనని ఆన్నారు . తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించేలా శ్రద్ధతీసుకోవాలన్నారు..విద్యాసంస్థల్లో వంద శాతం విద్యార్థులకు వ్యాక్సినేషన్ జరగాలని, ఏ ఒక్క విద్యార్థి వ్యాక్సిన్ వేసుకోకుండా మిగిలి పోకూడదని స్పష్టం చేశారు .కరోనా వైరస్ ఒమిక్రాన్ వేరియంట్ విస్తరిస్తున్న నేపథ్యంలో కోవిడ్-19 నిబంధనలను ప్రజలంతా ఖచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు బహిరంగ ప్రదేశాల్లో మాస్కు ధరించని వారికి రూ.100 జరిమానా . వాణిజ్య, వ్యాపార సంస్థలు, దుకాణాల్లో మాస్కులు ధరించని వారిని అనుమతించకూడదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే దుకాణాలు, వాణిజ్య ప్రదేశాలకు రూ.10 వేల నుండి 25 వేల వరకు జరిమానా విధి ఇస్తామన్నారు. ప్రస్తుత సమయంలో ఓ మిక్రాన్ కేసులు ప్రబలుతున్న0దున గ్రామంలో విదేశాల నుండి వచ్చిన వారు ఎవరైనా ఉంటే వారిని 14 రోజుల పాటు హోమ్ క్వారేంటీన్ లో ఉండాలని అన్నారు.✓ దూరం పాటించాలని శానిటైజర్ ద్వారా చేతులను శుభ్రపరచుకోవాలి చేశామని నర్సాపురం మెట్ట వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్. అహోబిల క్షేత్రం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో ఒక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ సిబ్బంది.. ఆళ్లగడ్డ తహశీల్దార్ రమేష్ రెడ్డి. రుద్రవరం తహసీల్దార్ వెంకట సాయి. దేవస్థానం ఈవో నరసయ్య. తదితరులు పర్యవేక్షణ జరుపుతున్నారు అని అన్నారు .

## ఉత్తరద్వారం లో కొలువైన శ్రీ సింహాద్రి అప్పన్న

**ప్రత్యేక పూజలు నిర్వహించిన సింహాచలం దేవస్థానం**

**ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల**

సింహాచలం జనవరి 13 సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి గురువారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు కు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. తొలుత సర్వాభరనాలతోస్వామిని చూడముచ్చటగా వైకుంఠనాథుడు అలంకరణగా గావించి తదుపరి స్వామిని ఉత్తర ద్వారంలో ఆశీనులను చేశారు.. వేదమంత్రోచ్చారణల మృదుమధుర మంగళవాయిద్యాల నడుమ కొలువై ఉన్న స్వామిని పలువురు భక్తులు దర్శించుకున్నారు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు. జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు దంపతులు పాల్గొని స్వామిని పూజించి సేవించారు..కొండ దిగువన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కూడాఉత్తరద్వారదర్శనం నిర్వహించారు.. అక్కడ కూడా శ్రీను బాబు దంప తులుస్వామిని సేవించారు.. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు

## ఉరవకొండలో దొంగల హల్ చల్

అనంతపురంఅనంతపురం జిల్లా ఉరవకొండలో గురువారం తెల్లవారుజామున దొంగల హల్చల్ చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ వద్ద నున్న మూడు వివిధ దుకాణాలలో పాటు వైకేపీ కార్యాలయం వద్ద నున్న దుర్గా భవాని ఆలయంలోను చోరీలకు పాల్పడ్డారు. మూడు దుకాణాల్లో రూ .23 వేలు నగదు, రెండు గ్యాస్ సిలెండర్లు, 30 వేలు విలువైన వివిధ సామగ్రి దొంగలించారు.తరువాత దుర్గభవాని ఆలయంలో రెండు హుండీలను పగలగొట్టి దాదాపు 25 వేల నగదుతో పాటు అమ్మవారికి చెందిన 20 పట్టుచీరలు దోచుకెళ్లారు. వీటిపై పోలీసులు విచారణ చేపట్టారు. దొంగలను గుర్తించేందు సీసీ ఫుటేజ్ ను పరిశీలించారు.

## బస్సులో వ్యక్తి మృతి

గూడూరు తమిళనాడుకు చెందిన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గూడూరు లో చోటు చేసుకుంది. తడ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న తమిళనాడు ఆర్టీసీ బస్సులో మృతి చెందిన ఆ వ్యక్తిని 46 ఏళ్ల పువన్ గా గుర్తించారు. ఇతను తడ లో బస్సు ఎక్కి గూడూరు వరకు టికెట్ తీసుకున్నట్టు కండక్టర్ తెలిపారు. భోపాల్ కు చెందిన వాడు శ్రీ సిటీలోని ఏదైనా పరిశ్రమ లో పని చేస్తున్నట్లు భావిస్తున్నారు. అతని వద్ద ఉన్న ఆధారాలను బట్టి పువన్ గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ చేసుకునే నిమిత్తం ప్రయాణిస్తున్నారు. గూడూరు పట్టణానికి సమీపంలోకి వచ్చేసరికి కండక్టర్ దిగాల్సిన ప్రయాణికులను అప్రమత్తం చేశాడు. అయితే పువన్ నిద్రిస్తున్నాడనుకొని భావించిన కండక్టర్ అతనిని తట్టి లేపగా అప్పటికే మృతి చెందారు. గూడూరు ఆర్ టి సి ప్రాంగణంలో నిలిపి ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు.అనారోగ్యంతో మృతి చెంది ఉ ండవచ్చని అనుమానిస్తున్నారు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తరద్వారం గుండా స్వామిని భక్తులు స్వామిని దర్శించి, తమ మొక్కులు సమర్పిస్తున్నారు. గోవిందనామ స్మరణలతో శేషాచల కొండ మార్మోగుతుంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయం జంట గోపురాల వద్ద నుంచి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సాధారణ భక్తులకు, వీఐపీలకు వేరువేరుగా ఏర్పాటు చేశారు. రూ.100, రూ.200, రూ.500 టిక్కెట్లపై ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. కరోనా నిబంధనలు పాటిస్తూ భక్తులకు దర్శనానికి అనుమతిస్తున్నారు. సుమారు. 80 వేల మంది భక్తులు దర్శనానికి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## నీలకంఠాపురం పుణ్యక్షేత్రంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

మడకశిర పట్టణ ప్రజలు వేల సంఖ్యలో పాదయాత్ర తో వెళ్లి దర్శనం మడకశిర నీలకంఠాపురం దేవాలయంలో శ్రీ రంగనాథ స్వామి వారి వైకుంఠ ఏకాదశి వేడుకలు ప్రారంభమయ్యాయి. రాత్రి 4 గంటల నుంచి నిత్య సేవలు, కైంకర్యాల అనంతరం ఉదయం 6 గంటలకు సప్త ద్వారముల ద్వారా శ్రీ వైకుంఠ ద్వార దర్శనమిచ్చారు. క్యూలైన్ ద్వారా స్వామివారి దర్శనానికి భక్తులకు అనుమతినిచ్చారు. రెండు రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భక్తులు శ్రీ రంగనాథ స్వామి దర్శించుకోవచ్చు. భక్తులందరికీ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ దర్శనం చేసుకొనేలా ఏర్పాట్లు చేశారు ఆలయం కమిటీ వారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో చేసిన అలంకరణ మరియు పాల సముద్రం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. అలంకార ప్రియుడైన శ్రీ రంగనాథ సన్నిధిని అరుదైన పుష్పాలు, పండ్లతో సర్వాంగ సుందరంగగా అలంకరించారు. ఆలయ మహాగోపురంతో పాటు దేవాలయం చుట్ట కూడలి అన్ని విద్యుత్ దీపాలంకరణతో దేదీపమాన్యంగా వెలిగిపోతున్నాయి. వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చే భక్తులకు ఈ పాల సముద్రం అదనపు ఆకర్షణ కానుంది.రంగు రంగు పుష్పాలతో ఎర్పాటు చేసిన పూల తోరణాలు, పుష్పగుచ్ఛాలతో చేసిన అలంకరణ ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఇక వైకుంఠ ద్వారా మార్గాన్ని పలు రకాల పుష్పాలతో వైభవోపేతంగా అలంకరించారు. కలియుగ వైకుంఠనాథుడి సన్నిధిలో ఆలయ కమిటీ వారు చేసిన అలంకరణ మరింత శోభను తెస్తుంది. ఆంధ్ర,కర్ణాటక నుండి భక్తులు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ దర్శనాలు చేసుకున్నారు.

## బీజేపి కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం విశాఖ బీజేపీ కార్యాలయంలో సంక్రాం తి సంబరాలు ఉ త్సాహంగా జరిగాయి. సంప్రదాయ దుస్తులతో నాయకులు, కార్యకర్తలూ ఈ సంబరాల్లో ఉత్సాహం గా పాల్గొన్నారు.రంగవల్లులు, గొబ్బెమ్మలు, కోలాటాలు, ధాన్యపు రాశుల వద్ద నృత్యాలూ చేసి పండుగ సందడి చేశారు. చెరకు గడలు, పొంగళ్లు, ఎద్దుబళ్లు, గాలిపటాలతో సంక్రాంతిని కళ్లకు కట్టేలా సాంస్కృతిక కార్యక్రమాలు సాగాయి. భోగి మంటలు, గంగిరెద్దు శుభాశీస్సులు వంటివి ప్రత్యేక ఆకర్షణగా కనువిందు చేశాయి. సరదాగా కోడి పుంజులను పందాలకు దింపి ఆటలు ఆడారు. అనంతరం సంప్రదాయక సంక్రాంతి పిండి వంటలతో అతిథి సత్కారాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి, రాష్ట్ర ప్రజలకు నవ క్రాంతిని తేవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో సంక్రాంతి ఉ త్సవాల్లో పాల్గొని ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వాడపల్లిలో పోటెత్తిన భక్తులు

కొత్తపేట కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లిలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ఉత్తర ద్వార దర్శనానికి తెల్లవారుజాము నుండే బారులు తీరారు. ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు

## వరాహ నరసింహుడిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని

సింహాచలంసింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం లో స్వామి వారిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించుకున్నారు. తమ్మినేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా స్వామివారికి సమర్పించే లేగదూడలు దేశవాలి దూడలు అయి ఉండాలి సమర్పించాలి. నరసింహ స్వామి ఉగ్రరూపం అవతారం త్వరలో ఉంటారు ఆయన దర్శిస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది. నేలతల్లిని దైవాన్ని కన్నతల్లిని అన్నం పెట్టిన చెయ్యని మర్చిపోతే వాడి బతుకు మనుగడు ఉండదు. మన సాంప్రదాయం మనకు బలం చాలామంది అనుకుంటారు కోట్లాది రూపాయలు సంపాదిస్తే చాలు అనుకుంటారు గొప్ప వాడు గొప్ప ఐశ్వర్యం ఉన్నంత మాత్రాన గొప్పవాడు కాడు. వాడు సంపాదించిన సంపాదన కాపాడుకోవడానికే దానికి సమయం సరిపోతుందని అన్నారు.

## వేట్లపాలెంలో ఒమిక్రాన్ కలకలం

సామర్లకోట తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో ఒమిక్రాన్ కలకలం రేపింది. హైద్రాబాద్ నుంచి వచ్చిన వ్యక్తి కి కోవిడ్ పాజిటివ్ రావడంతో శాంపిల్స్ ను మరిన్ని పరీక్షలు కోసం పంపించగా ఒమిక్రాన్ పాజిటివ్ నిర్ధారైనట్టు సమాచారం. ఈ పరిణామాలతో గ్రామస్థులు బయదోంళనలకు గురవుతున్నారు.

# గోవింద నామాల స్మరణతో మారు మోగిన కోదండరామాలయం

నంద్యాల జనవరి 13, ( విభారె) నంద్యాల పట్టణంలో గురువారం నాడు కోదండరామాలయం లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొనుటకు ఉదయం 4 గంటల నుండి క్యూలో నిలబడి స్వామి వారి నామాల స్మరణతో దర్శనం చేసుకున్నారు. శ్రీ భగవత్ సేవ సమాజ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువే వెంకటేశ్వరుడు అవతారంలో తిరుమల గిరులపై స్వయంగా వెలిశాడు. పురాణాల ప్రకారం మదు. కైతభ అనే రాక్షసులు వేదాలను దొంగ లించగా శ్రీ మహావిష్ణువు వారిని సంహరించి వాటిని పున: సృష్టి స్తాడు. తర్వాత రాక్షసులకు శ్రీ మహావిష్ణువు ఏకాదశి రోజునే ఉత్తర ద్వారం నుంచి దర్శనమిచ్చి మోక్షం ప్రసాదిస్తాడు. నాటి నుంచి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే మోక్షం లభించు తుందని భక్తుల నమ్మకం. అందుకని ఈ ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం విశేషంగా స్వామి వారికి శంఖులు. గవ్వలు. కస్తూరి కాయ. గోమేధిక చక్రములు. పంచ లోహ కూర్మావతార చిహ్నాలతో స్వామి వారిని అలంకరించామని తెలిపారు ఈ వస్తువులు కన్యాకుమారి నుంచి తెప్పించడం జరిగిందని అన్నారు . మరియు ఆయుష్ కేంద్రం వారు ఆలయ ప్రాంగణంలో స్వామి ముంగిట కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# గోవింద నామ స్మరణతో మారు మోగిన వెంకటేశ్వర స్వామి ఆలయం

మంత్రాలయం జనవరి 13, ( విభారె) మంత్రాలయం పాత ఊరిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగిపోయింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకొనుటకు ఉదయం నుండి భక్తులు ఆలయం చేరుకున్నారు. క్యూలో నిలబడి స్వామి వారి నామ స్మరణతో దర్శనం చేసుకున్నారు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువే వెంకటేశ్వరుడు కైతభ అనే రాక్షసులు వేదాలను దొంగ లించగా శ్రీ మహావిష్ణువు వారిని సంహరించి వాటిని పున: సృష్టి స్తాడు. తర్వాత రాక్షసులకు శ్రీ మహావిష్ణువు ఏకాదశి రోజునే ఉత్తర ద్వారం నుంచి దర్శనమిచ్చి మోక్షం ప్రసాదిస్తాడు. నాటి నుంచి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. అందుకని ఈ ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రంగురంగుల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు స్థానికులే కాకుండా మంత్రాలయం రాఘవేంద్ర

### పీఠాధిపతుల ప్రత్యేక పూజలు

### ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం

స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా ఉత్తరద్వారం గుండా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## వెంకటేశ్వర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

కోరుట్ల జనవరి 13కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం (ముక్కోటి) వైకుంఠ ఏకాదశి సందర్భంగా గరుడవాహనంపై శ్రీవేంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా భక్తులకు ఉత్తరద్వారం గుండా దర్శనమిచ్చారు. అలాగే మనం గురువారం రోజున ఇక్కడ ఉత్తరద్వారం గుండా స్వామివారిని దర్శనం చేసుకుంటున్నామని , ఈ విధంగా మనం దర్శనం చేసుకుంటే మన పాపాలన్ని తొలగిపోతాయని పెద్దలు చెప్పారని ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నరసింహాచారి తెలిపారు." కమిటీ చైర్పర్సన్ గుడ్ల లక్ష్మి మనోహర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు ప్రత్యేక పూజలువైకుంఠ ఏకాదశి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో వైకుంఠ ద్వార ప్రవేశం మరియు స్వామి వారికి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ భోగ.

# ఈ మొక్కల వల్ల మీకు ఎలాంటి అదృష్టం కలుగుతుందో తెలుసా...

ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మొక్కల వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందుతున్నారు. అయితే అవి ఎక్కడెక్కడో పెరిగితేనే మనకు అన్ని లాభాలు వస్తున్నాయంటే.. మన ఇళ్లలోనూ మరియు ఆఫీసు వంటి చోట్ల పెరిగితే మనకు ఇంకా ప్రయోజనాలు దక్కుతాయో మీకు తెలుసా? అంతేకాదు మొక్కలు నాటడం, పెంచడం వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? వాస్తు శాస్త్రం ప్రకారం కొందరి జీవితాల్లో కొన్ని మొక్కలు పూర్తి అదృష్టాన్ని తీసుకొస్తాయట. ఆ మొక్కలు ఏంటో.. అవి ఎక్కడ లభిస్తాయో.. అవి ఎక్కడెక్కడ ఉండాలో పూర్తి వివరాలను ఈ స్టోరీలో చూడండి... తులసి మొక్క.. ఈ మొక్కను బాసిల్ అని కూడా పిలుస్తారు. ఇది భారతీయ కుటుంబాలలోని చాలా మంది ఇళ్లలో కనిపించే అత్యంత సాధారణమైన మొక్కల్లో ఇది ఒకటి. హిందూ మతంలో ఈ మొక్కకు గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఇది శుభంగా పరిగణించబడుతుంది. ఈ మొక్క ప్రతికూల శక్తులను దూరం చేస్తుంది. దీని వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని చాలా మంది నమ్ముతారు. తులసి ఆకులను తింటే దగ్గు, జలుబు వంటివి తగ్గుతాయి. అంతేకాదు ఈ ఆకులు గాయాలను నయం చేయడంలోనూ ఉపయోగపడతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం తులసి మొక్కలను మీ ఇంటి తూర్పు లేదా ఈశాన్య దిశలో ఉంచాలి. వెదురు మొక్క.. ఈ మొక్క ఆనందానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ఇది ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కాబట్టి ఇది చాలా అదృష్టంగా పరిగణించబడుతుంది. ఈ అదృష్ట మొక్కను సాధారణంగా కాండాలలో (ఒక వ్యక్తిగత మొక్క యొక్క సమూహం) ఉంచుతారు. అంటే రెండు కాండాలు జంటలకు వైవాహిక ఆనందాన్ని ఆశీర్వదిస్తాయి. మూడు కాండాలు పెరుగుదల మరియు ఆనందం కోసం అయితే ఐదు కాండాలు మంచి ఆరోగ్యం మరియు విజయాన్ని తెస్తాయి. మొత్తం కుటుంబం యొక్క మొత్తం అభివృద్ధి మరియు మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నందున ఒకరికి ఏడు కాండాలు కూడా ఉండవచ్చు.ఈ మొక్కను మీ ఇంటి ఆగ్నేయ దిశలో ఉంచాలి. మంచి ఆరోగ్యాన్ని పొందటానికి మీరు తూర్పు దిశలో ఉంచవచ్చు. అయితే, ఈ మొక్కను బెడ్ రూమ్ లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉంచకూడదు. మనీ ప్లాంట్.. ఈ ప్లాంట్ గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. ఇది పరిసరాలను సానుకూల శక్తితో నింపుతుంది. ఇది హానికరమైన రేడియేషన్ను కూడా గ్రహిస్తుంది. అందువల్ల, ప్రజలు దీనిని తమ టెలివిజన్ సెట్ దగ్గర లేదా రిఫ్రిజిరేటర్ దగ్గర ఉంచడానికి ఇష్టపడతారు. ఆందోళన మరియు ఒత్తిడితో బాధపడేవారు తమ ఇంటిలో లేదా వారి కార్యాలయంలో మనీ ప్లాంట్ ఉంచాలి. మీరు మొక్కను ఒకే దిశలో ఉంచవచ్చు. అయితే, మీరు మీ ఇంటి వెలుపల మొక్కను ఉంచకూడదు, 24/7 కలబంద మొక్క.. ఈ మొక్క చాలా వేగంగా కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహిస్తుంది. అలాగే ఆక్సిజన్ ను విడుదల చేస్తుంది. ప్రతికూలతను బే వద్ద ఉంచడానికి ఇది సహాయపడుతుంది. దానిని ఉత్తరాన లేదా తూర్పు దిశలో ఉంచాలి. దీని జెల్ తక్షణమే బర్న్ స్పాట్ను నయం చేస్తుంది. అలాగే, దీని జెల్ మీ జుట్టు మరియు చర్మానికి చాలా మేలు చేస్తుంది. స్పైడర్ ప్లాంట్.. ఈ మొక్కలు చూడటానికి చాలా అందంగా కనబడతాయి. అయితే వీటిని మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ నేల మీద ఉంచకూడదు. కానీ నేలమీద కుండీలలో ఉంచవచ్చు. ఈ మొక్కలు అలంకార ప్రయోజనాల కోసం ఉపయోగించబడవు, కానీ గాలిని శుద్ధి చేసే లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. లోటస్ ప్లాంట్.. ఈ మొక్కలను హిందూ మతంలో లక్ష్మీదేవిని, బౌద్ధ మతంలో లార్డ్ బుద్ధుడిని సూచిస్తాయి. ఈ మొక్క ఇల్లు మరియు కార్యాలయంలో ప్రశాంతత మరియు శాంతిని తెస్తుంది. శాంతి మరియు స్వచ్ఛతకు చిహ్నంగా, తామర మొక్కలు మీ జీవితంలో శ్రేయస్సు మరియు శాంతిని కలిగిస్తాయి. ఆధ్యాత్మికతలో ఉన్నవారు ఈ మొక్కను వారి ఇళ్లలో ఉంచవచ్చు. జాస్మిన్ ప్లాంట్.. ఈ మల్లె మొక్కలు కమ్మటి వాసన గల పువ్వులను ఉత్పత్తి చేస్తాయని మనకు తెలుసు. ఈ సున్నితమైన పువ్వులు మరియు వాటి ప్రత్యేకమైన సువాసన ఎవరినైనా ఆకర్షించగలదు. ఈ మొక్క దాని పువ్వుల వల్ల గొప్ప ఒత్తిడి తగ్గించేదిగా భావిస్తున్నారు. మీలో సానుకూల శక్తిని ప్రేరేపించడానికి మరియు మీ నరాలను ఉపశమనం చేయడానికి మీరు దీన్ని మీ కార్యాలయంలో ఉంచవచ్చు. ఇంటి లోపల ఉంచేటప్పుడు, మీరు దానిని ఉత్తర, తూర్పు లేదా ఈశాన్య దిశలో ఉంచాలి. లేదా మీకు దక్షిణం వైపు విండో ఉంటే, మీరు దాన్ని అక్కడ కూడా ఉంచవచ్చు. పీస్ లిల్లీ ప్లాంట్.. ఈ మొక్కలు ఇళ్లలో సామరస్యాన్ని, శాంతిని కలిగిస్తాయని నమ్ముతారు. అలాగే ఇది సానుకూల శక్తిని తెస్తుంది. ఇది కొత్త అవకాశాలను కూ?డా తీసుకొస్తుందని చాలా మంది నమ్ముతారు. జాడే మొక్క.. ఈ మొక్కలను చాలా అదృష్టంగా భావిస్తారు. ఎందుకంటే ఇవి చాలా అదృష్టం తెస్తాయని నమ్ముతారు. ఈ మొక్కలు చాలా చిన్నగా, గుండ్రని ఆకులను కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ మొక్కలను వారి ఇళ్ల ప్రవేశద్వారం వద్ద ఉంచుతారు. ఈ మొక్క ప్రతికూల వైబ్లను దూరం చేస్తుంది. ఆర్బిడ్ ప్లాంట్.. ఈ మొక్కలు కూడా మన జీవితంలో ప్రశాంతతను తెస్తాయని చాలా మంది నమ్ముతారు. ఆర్బిడ్ మొక్కల పువ్వులు ఒకరి జీవితంలో శాంతి మరియు అనుకూలతను తెస్తాయి. మీరు ఈ మొక్కను నూతన వధూవరులకు కూడా సమర్పించవచ్చు. ఇప్పుడే తమ బిడ్డను స్వాగతించిన వారు కూడా ఈ పవిత్రమైన మొక్క నుండి లబ్ది పొందవచ్చు.

# నెటిజన్ ల షాక్ తో వెనక్కి తగ్గిన కార్తి సినిమా




హీరో కార్తికి తెలుగులో మంచి మార్కెట్ వున్న విషయం తెలిసిందే. దీంతో ఆయన నటించే ప్రతి సినిమాని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. తమిళంతో పాటు తెలుగులోనూ విడుదల చేయడంతో రెండు భాషల్లోనూ ఆకట్టుకుంటున్నాయి. దీంతో కార్తి పాత చిత్రాలని కూడా సూపర్ హిట్ మూవీస్ కి సీక్వెల్స్ అంటూ కొంత మంది నిర్మాతలు ప్రక్షకుల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా అలాంటి ఓ ప్రయత్నమే చేయబోయి ఓ నిర్మాత అడ్డంగా బుక్కయ్యాడు.వివరాల్లోకి వెళితే.. తమిళంలో కార్తీ హీరోగా నటించగా ఏడేళ్ల క్రితం విడుదలైన చిత్రం 'మద్రాస్'. పా. రంజిత్ డైరెక్ట్ చేసిన ఈ మూవీలో కేథరిన్ హీరోయిన్ గా నటించింది. 'కబాలి'కి ముందు పా. రంజిత్ ఈ మూవీ చేశాడు. అతనికి దర్శకుడిగా మంచి గుర్తింపుని తీసుకురావడమే కాకుండా హీరో కార్తి కెరీర్లో కూడా చెప్పుకోదగ్గ సినిమాగా నిలిచింది.ఇదే చిత్రాన్ని ఏడేళ్ల విరామం తరువాత తెలుగులో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాడో నిర్మాత. అయితే దీనికి పక్కా మాస్టర్ ప్లాన్ వేసిన సదరు నిర్మాత ఈ చిత్రానికి సూపర్ హిట్ ఫిల్మ్ 'నా పేరు శివ' పేరుని వాడుతూ సీక్వెల్ అనే కలరింగ్ ఇచ్చారు. 'నా పేరు శివ -2'గా టైటిల్ మార్చి తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు. అందుకు సంక్రాంతి సీజన్ ని టార్గెట్ చేసుకున్నారు.నిర్మాత ప్రేక్షకుల్ని ఎంతగా నమ్మించాలని ప్రయత్నాలు చేసినా నెటిజన్స్ ఈ మూవీ 'నా పేరు శి'కు సీక్వెల్ కాదని ఏడేళ్ల క్రితం వచ్చిన 'మద్రాస్' సినిమా ఇదని అసలు సీక్రెట్ బయటపెట్టేశారు. దీంతో నిర్మాత చేసిన జిమ్మిక్కులు పారలేదు సరికదా ఆయన అడ్డంగా బుక్ కావాల్సి వచ్చింది. సినిమా ఏడేళ్ల క్రితందని తెలుసుకున్న నెటిజన్స్ నిర్మాతని సోషల్ మీడియా వేదికగా ఏకిపడేశారు.దీంతో ఈ మూవీని సంక్రాంతికి రిలీజ్ చేయాలనుకున్న తన ప్లాన్ ని సదరు నిర్మాత మార్చుకున్నారట. ఏడేళ్ల క్రితం తమిళంలో చేసిన సినిమా ఇన్నేళ్లకు తెలుగులో రిలీజ్ అవుతుండగంతో కార్తి ఈ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొనాలని బావించారని ప్రచారం జరిగింది. అది ఎంత వరకు నిజమన్నది తెలియాలంటే ఈ మూవీ విడుదల వరకు వేచి చూడాల్సిందే.

# సమంత డే ఉదయం 5 నుంచే మొదలు!



కృషి ఉంటే మనుషులు రుషలవుతారు. అవును ఇలా జీవితంలో సక్సెస్ అయిన వాళ్లు చాలా మంది ఉన్నారు. ఎక్కడా లోపం లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించిన విజేతల స్టోరీలెన్నో చూసాం. తాజాగా సమంత సక్సెస్ మాత్రం కూడా లీకైంది. జీవితంలో ఆమె ఆ స్థానానికి చేరుకోవడానికి...అదే స్థానాన్ని నిలబెట్టుకోవడానికి ఆమె ఎంత కష్టపడిందో వివరించింది. సమంత డే ఉదయం 5 గంటలకే మొదలవుతుంది. ఆవెంటనే వ్యాయామ శాలకు వెళ్లిపోతుంది. జిమ్ లో ఉన్ని పరికరాలు ఉన్నా వెయిట్ లిఫ్టింగ్ ఎక్కువగా చేస్తుంది.ఇక ఆహారం పూర్తిగా కూరగాయలు..ఆకు కూరలే. అవి తినడం అంటేనే ఇష్టం అట. సైక్లింగ్..ధ్యానం ఇష్టం చేస్తుందిట. పనిచేసాక విరామం తీసుకుంటుంది. పర్యాటక ప్రదేశాలు చుట్టేయడం అంటే ఇష్టం అట. ఇవన్నీ తన కు ఎంతో ఉపశమనాన్ని కల్గిస్తాయని తెలిపింది. ముందున్న రోజుని విజువలైజ్ చేసి చూస్తుందంట. అలా కొన్ని నిమిషాల పాటు చేయగా తనకో క్లారిటీ వస్తుందిట. చేసే ప్రతీ పనినితో ఎంతో ఇష్టపడి..ప్రేమించి పనిచేస్తుందిట. రాళ్ల మధ్య నది ప్రవహిస్తుందంటే అది దానికున్న శక్తి కాదు..దాని పట్టుదలతోనే. ఆ సూత్రాన్ని బాగా నమ్ముతా. పాటిస్తానని తెలిపింది.పనిలో వెనుకడుగు వేయను. బయపడను. అందుకే తాను ఎంతో షార్ప్ గా ఉంటానని తెలిపింది. ప్రత్యూష ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లల బాగోగులను చూస్తుంటా. వాళ్లతో గడపడం అంటే చాలా ఇష్టం. ఇవన్నీ నా సామర్థాలు. నాకు నేనే పోటీగా ఫీలవుతా. నటిగానే కాదు అన్ని రకాలుగా ఎదగాలని..ముందుండాలని లక్ష్యంతో పనిచేస్తానని సమంత తెలిపింది. సమంతలో ఇన్ని లక్షణాలు ఉన్నాయి కాబట్టే జీవితంలో ఎదురైన ఎదురు దెబ్బల్ని సైతం తట్టుకుని ముందుకు వెళ్లగల్గుతోంది. నాగచైతన్యతో విడాకుల తర్వాత సమంత లో మొదలైన ఆత్మహత్య ఆలోచనల్ని సైతం బ్రేక్ చేసిందంటే సమంత ఎంత బలమైన వ్యక్తో అర్ధమవుతోందిగా.

# 22 ఏళ్ల తరువాత మాస్ రాజా క్రేజీ స్టెప్



మాస్ మహారాజా ఇటీవల గోపీచంద్ మలినేని తెరకెక్కించిన 'క్రాక్' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్ లోకొచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీ ఊహించని స్థాయిలో 50శాతం థియేటర్ ఆక్యుపెన్సీలోనూ వసూళ్ల వర్షం కురిపించి ఇండస్ట్రీ వర్గాలతో పాటు ట్రేడ్పండితుల్ని ఔరా అనిపించింది. ఈ మూవీ ఇచ్చిన ఉత్సాహంతో రెట్టించిన జోష్ తో వున్న మాస్ మహారాజా బ్యాక్ టు బ్యాక్ క్రేజీ చిత్రాలని లైన్ లో పెట్టేశాడు.రమేష్ వర్మ 'ఖిలాడీ' నుంచి సుధీర్ వర్మ 'నరకాసుర' వరకు రవితేజ అరడజను చిత్రాలని లైన్ లో పెట్టేశారు. ఇందులో రెండు చిత్రాలు ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకున్నాయి. టైగర్ నాగేశ్వరరావు నరకాసుర చిత్రాలు త్వరలోనే సెట్స్ పైకి రానున్నాయి. ఈ నేపథ్యంలో మాస్ మహారాజా తీసుకున్న క్రేజీ స్టెప్ హాట్ టాపిక్ గా మారింది.హీరోగా ఏ మాత్రం ఖాళీగా లేకుండా బ్యాక్ టు బ్యాక్ క్రేజీ చిత్రాలని లైన్లో పెట్టిన మాస్ మహా రాజా తాజాగా ఓ క్రేజీ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని తెలిసింది. అదే మెగాస్టార్ చిరంజీవి మూవీ. దాదాపు 22 ఏళ్ల క్రితం మెగాస్టార్ నటించిన 'అన్నయ్య' చిత్రంతో రవితేజ నటించారు. ఇందులో చిరుకు సోదరుడిగా రవితేజ కనిపించారు. 2000 సంవత్సరంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ముత్యాల సుబ్బయ్య డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో సౌందర్య హీరోయిన్.అన్నచాటు తమ్ముడిగా నటించి ఆకట్టుకున్న రవితేజ మళ్లీ ఇన్నేళ్లకు మెగాస్టార్ తో కలిసి వెండితెరపై సందడి చేయబోతున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీకి ఇప్పటికే 'వాల్తేరు వీరయ్య' అనే టైటిల్ ని ఖరారు చేశారు. తమన్నా హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలోని ఓ కీలక పాత్ర కోసం మాస్ మహారాజా రవితేజని దర్శకుడు బాబి సంప్రదించారట. గతంలో రవితేజ నటించిన 'పవర్' మూవీతో బాబి దర్శకుడిగా పరిచయం అయ్యారు.ఆ చనువుతో 'వాల్తేరు వీరయ్య' మూవీలో కీలక పాత్రని చేయమని రిక్వెస్ట్ చేయడం అన్నయ్య సినిమా కావడంతో మాస్ రాజా వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని తెలిసింది. జనవరి 26న రవితేజ పుట్టిన రోజు సందర్భంగా ఈ విషయాన్ని అధికారికంగా మేకర్స్ ప్రకటించబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మాస్ మసాలా యాక్షన్ ఎంటర్ టైనర్ ని మైత్రీ మూవీమేకర్స్ అత్యంత భారీ స్థాయిలో నిర్మించబోతున్నారు.

# ఐపీఎల్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ అరంగేట్రం!.. నా మొదటి ప్రాధాన్యం అదే!



క్యాష్ రిచ్ లీగ్ ఐపీఎల్ మెగా వేలానికి సమయం ఆసన్నమవుతున్న తరుణంలో స్టార్ ప్లేయర్లు ఒక్కొక్కరుగా తమ మనసులోని మాటను బయటపెడుతున్నారు. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇప్పటికే మెగా ఈవెంట్‌లో పునరాగమనం చేయనున్నట్లు సంకేతాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్ జో రూట్ సైతం ఈసారి తాను వేలంలో పాల్గొనే అవకాశం ఉందని హింట్ ఇచ్చాడు. అయితే, దేశం కోసం ఆడటానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్న రూట్.. అన్నీ కుదిరితే తొలిసారిగా తాను ఐపీఎల్ ఆడే ఛాన్స్ ఉందన్నాడు. ఈ మేరకు ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫోతో రూట్ మాట్లాడుతూ... "ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఉంది. అయితే.. నా టెస్టు కెరీర్‌పై ఇది ప్రతికూల ప్రభావం చూపదని నాకు అనిపించాలి. అప్పుడే.. వేలంలోకి వెళ్తాను. ఏదేమైనా ఇంగ్లండ్ కోసం ఆడటమే నాకు ముఖ్యం. ఈ టోర్నీ వల్ల టెస్టు క్రికెట్ నేను దూరం కానని భావించినపుడే అటువైపుగా అడుగులు వేయాలి. కేవలం నేను కాదు.. ప్రతి క్రికెటర్ ఇలాగే ఆలోచించాలి" అని రూట్ చెప్పుకొచ్చాడు. కాగా ఐపీఎల్-15 ఎడిషన్‌లో భాగంగా రెండు కొత్త జట్లు లక్నో, అహ్మదాబాద్ ఎంట్రీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మెగా వేలానికి ముందు ముగ్గురు ఆటగాళ్లను ఎంపిక చేసుకునే అంశంపై బీసీసీఐ తుది గడువు విధించింది. జనవరి 22వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఇరు జట్లు చెరో ముగ్గురు ఆటగాళ్లను(ఇద్దరు స్వదేశీ, ఓ విదేశీ) ఎంపిక చేసుకోవాలని సూచించింది. ఇక ఫిబ్రవరి 12, 13 తేదీల్లో మెగా వేలం నిర్వహించేందుకు బీసీసీఐ నిర్ణయించగా విదేశీ ఆటగాళ్లు ఈ మేరకు స్పందించడం గమనార్హం.కాగా స్టార్క్, జో రూట్ ప్రస్తుతం యాషెస్ సిరీస్‌తో బిజీగా ఉన్నారు. ఇక స్టార్క్ 2015లో ఆర్సీబీకి ప్రాతినిథ్యం వహించగా.. రూట్ ఇంతవరకు క్యాష్ రిచ్ లీగ్‌లో ఆడలేదు. 2011లో అంతర్జాతీయ టీ20లలో అరంగేట్రం చేసిన అతడు... ఇప్పటి వరకు 83 మ్యాచ్‌లు ఆడాడు. 1994 పరుగులు సాధించాడు. ఇందులో 13 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇక చివరిసారిగా పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో 2019లో రూట్ టీ20 మ్యాచ్ ఆడాడు.

## పీటర్సన్ స్టన్నింగ్ క్యాచ్.. నిరాశతో వెనుదిరిగిన పుజారా

దక్షిణాఫ్రికాతో ఆఖరి టెస్ట్ మూడో రోజు ఆటలో అద్భుతం చోటు చేసుకుంది. సఫారీ ఆటగాడు కీగన్ పీటర్సన్.. కీలక మ్యాచ్‌లో తప్పక రాణిస్తాడని భావించిన పుజారా.. పీటర్సన్ స్టన్నింగ్? క్యాచ్ పట్టడంతో చేసేదేమీ లేక నిరాశతో వెనుదిరిగాడు. మూడో రోజు తొలి ఓవర్ రెండో బంతికే మార్కో జన్సెన్ బౌలింగ్‌లో పుజారా ఔటయ్యాడు. ఫలితంగా భారీ స్కోర్‌పై కన్నేసిన టీమిండియాకు ఆదిలోనే భారీ షాక్ తగిలినట్లైంది. ఇదిలా ఉంటే, 57 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్.. లంచ్ విరామం సమయానికి 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి(127 బంతుల్లో 28; 4 ఫోరు?).. తన సహజ శైలికి భిన్నంగా నిదానంగా ఆడుతుండగా.. రిషబ్ పంత్(60 బంతుల్లో 51; 4 ఫోర్లు, సిక్స్) హాఫ్ సెంచరీతో చెలరేగి ఆడుతున్నాడు. లంచ్ సమయానికి భారత్ 143 పరుగుల లీడ్‌లో కొనసాగుతుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190